# Press Clipping

| | |
|---|---|
| **Publication** | Andhra Jyothi |
| **Date** | July 20, 2013 |
| **Page No** | 05 |
| **Edition** | Guntur |
| **Headline** | Entamopathogenic Nematode technology (EPN)- The new age biotechnology to fight white grubs, nematodes & termites! |



## నులిపురుగులను ఎదుర్కొనే నూతన తరం ఈపీఎస్

విజయవాడ, మేజర్‌న్యూస్ : భారతదేశ అగ్రగామి వ్యవసాయ బయోటెక్నాలజీ కంపెనీ అయిన కామ్‌సన్ బయోటెక్నాలజీస్ లిమిటెడ్, ఎంటమోపాథోజెనిక్ నెమటోడ్ టెక్నాలజీ (ఈపీఎస్) ఆధారిత నూతన శ్రేణి బయోసైడ్స్ (ఆర్గానిక్ పెస్టిసైడ్-సేంద్రియ క్రిమినాశిని)పై దృష్టి సారించినట్లు కామ్‌సన్ బయో టెక్నాలజీస్ లిమిటెడ్ సీఈవో సంతోష్ నాయర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కామ్‌సన్ నుంచి వచ్చిన తాజా సంచలనమైన ఆర్గానిక్ టెక్నాలజీ ఈపీఎన్ అయిన 'కాల్‌టర్మ్ సూపర్' పంటలను నాశనం చేసే హానికర వేరు పురుగులు, నులిపురుగులు, చెద పురుగుల నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఈపీఎస్ అనేది హానిక నులిపురుగులకు వ్యతిరేకంగా రూపుదిద్దుకున్న నూతన తరం ఆశాజనక సాంకేతికత అని, ఇది తక్కువ వ్యయంతో కూడుకున్నదన్నారు. ఎలాంటి నేలల్లో అయిన వివిధ పంటలపై వినియోగించవచ్చని, నులిపురుగులతో బాధపడే రైతులకు ఇదెంతో సహాయకరంగా ఉంటుందని తెలిపారు. అవసరమైన పరిశోధనలు, అభివృద్ధి ద్వారా రైతు సమాజాలకు సాధికారికత కల్పించడం లక్ష్యంగా దేశంలోని రైతు సమాజాలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యాల కోసం కామ్‌సన్ ప్రయత్నిస్తోందన్నారు.